తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, ఫిబ్రవరి 4, 2025 | సంపుటి-1 సంచిక-54 పేజీలు -09
The Largest Readers Local Digital




# వెస్లీ ఉద్యోగుల గ్రాట్యుటీకి ఎగనామం!

## 30 శాతం చెల్లింపుతో దగా చేస్తున్న యాజమాన్యం

- ఏళ్ళ తరబడి బాధితులకు అందని గ్రాట్యుటీ సొమ్ము
- సత్తువ కోల్పోయి.. మృత్యువాత పడుతున్న ఉద్యోగులు
- రాష్ట్ర వ్యాప్తంగా 33 యూనిట్లలో వందలాది బాధితులు
- కోట్లలో ఉద్యోగుల గ్రాట్యుటీ ఏమైనట్లు ?
- పోరాటానికి సిద్ధమవుతున్న బాధితులు

బ్రిటీష్ పాలకులు భారతదేశంలో క్రైస్తవ సంఘాలకు సంబంధించిన మిషనరీలు ఎన్నో ఏర్పాటు చేశారు. అందులో ప్రధానంగా విద్య, వైద్యంకు చెందిన సంస్థలను అధికంగా నెలకొల్పారు. ఆసియా ఖండంలో రెండవదిగా, దేశంలోనే అతిపెద్ద చర్చిని మెదక్ పట్టణంలో నిర్మాణం చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా చర్చి ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) మెదక్ డయాసిస్ పరిధిలో తెలంగాణలో 33 యూనిట్లుగా వెస్లీ ఎడ్యూకేషన్ సంస్థలు నడుస్తున్నాయి. ఇంతటి ఘన కీర్తి కలిగిన వెస్లీ విద్యాలయాల్లో పనిచేసిన ఉపాధ్యాయులను మాత్రం మానసిక వేదనకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వెస్లీ విద్యాసంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ ఇవ్వకుండా దగా చేస్తున్నారు...చివరికి బాధితులు కోర్టులను సైతం ఆశ్రయించినా...పలువురు మృతి చెందినా యాజమాన్యం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తుంది. వెస్లీ సంస్థల యాజమాన్యం దురాగతంపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం.

వివరాలు 3లో

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)


గ్రాట్యుటీ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న పదవీ విరమణ పొందిన వెస్లీ ఉద్యోగులు...(ఫైల్)



## సరస్వతి దేవిగా వనదుర్గామాత

- ఏడుపాయలలో వసంత పంచమి వేడుకలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు
- భక్తులతో కిక్కిరిసిన పుణ్యక్షేత్రం
- అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్న భక్తులు

2



## సెంట్రల్ జైలు ఆకస్మిక తనిఖీ

- జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్
- ఖైదీలకు అందుతున్న సదుపాయాలపై ఆరా
- నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచన

2

## వీడని మిస్టరీ!

- ఖాకీలకు సవాల్‌గా మారిన హంతకులు
- మహిళ హత్య కేసుపై కొనసాగుతున్న దర్యాప్తు
- రెండు నెలలుగా పోలీసులకు దొరకని దుండగులు

2

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంలో పనిచేయాలి
- ప్రతీ దరఖాస్తులు పరిశీలించి పరిష్కారం చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ప్రజావాణికి 63 దరఖాస్తులు

2






## నామినేషన్ల ప్రక్రియ షురూ

మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు
- టీచర్స్ స్థానానికి ముగ్గురు నామినేషన్లు
- నామినేషన్లు స్వీకరించిన ఎన్నికల అధికారి పమేలా సత్పతి

4

## బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

- ఎంపీలు, కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు..
- ఒక్క ప్రాజెక్టు తెచ్చే దమ్ములేదు
- లక్షల్లో పన్ను కడుతున్నా గుండు సున్నా ఇచ్చింది
- విభజన హామీలు తుంగలో తొక్కారు
- ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

4





# సరస్వతి దేవిగా వనదుర్గామాత

- ఏడుపాయలలో వసంత పంచమి వేడుకలు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు
- భక్తులతో కిక్కిరిసిన పుణ్యక్షేత్రం
- అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్న భక్తులు

**ఏడుపాయల, ఫిబ్రవరి 3 సిరి న్యూస్:** ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల శ్రీ వనదుర్గా మాత సోమవారం వసంత పంచమిని పురస్కరించుకొని జ్ఞాన ప్రధాయిని అయినటు వంటి సరస్వతి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వేకువ జామునే ఆలయ అర్చకులు పార్థివ శర్మ దుర్గామాతను సరస్వతి దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. హంసపై కూర్చుని ఉన్న సరస్వతీ మాత... చేతిలో వీణతో, కలం, పుస్తకాలతో భక్తులకు కనువిందు చేసింది.వసంత పంచమి వేళ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- అన్ని శాఖల అధికారులు సమన్వయంలో పనిచేయాలి
- వచ్చిన ఫిర్యాదులు మళ్లీ మళ్లీ వస్తున్నాయి..
- ప్రతీ దరఖాస్తులు పరిశీలించి పరిష్కారం చేయాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- ప్రజావాణికి 63 దరఖాస్తులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధప్రాంతాల నుండి ప్రజలు 63 దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు మళ్లీ మళ్లీ వస్తున్నాయని అలా రాకుండా అధికారులు వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులకు ఆయా శాఖల వారీగా పంపించనున్నట్లు తెలిపారు . వాటిని సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో రెవెన్యూ శాఖ 28, పౌర సరఫరాల శాఖ 3, మార్క్ ఫెడ్ 1, సర్వే ల్యాండ్ రికార్డ్ 6, పంచాయితీ & పి టి విభాగం 2, పంచాయతీరాజ్ 4, డిఆర్‌డిఓ 4, పిడి మెప్మా 1, మున్సిపల్ విభాగం 3, మొత్తం వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 1, పశువు వైద్య శాఖ 1, వైద్య & ఆరోగ్యశాఖ 1, పోలీస్ శాఖ 1, రవాణా శాఖ & రెగ్యులేటరీ శాఖలు 2, మొత్తం 63 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి, డి ఆర్ ఓ, పద్మజ రాణి, ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీడని మిస్టరీ!

- ఖాకీలకు సవాల్‌గా మారిన హంతకులు
- మహిళ హత్య కేసుపై కొనసాగుతున్న దర్యాప్తు
- రెండు నెలలుగా పోలీసులకు దొరకని దుండగులు

**హత్నూర, ఫిబ్రవరి 3(సిరిన్యూస్)** రెండు నెలలుగా హంతకులు పోలీసులతో దోబూచులాడుతున్నారు...చిక్కరు..దొరకరు అన్న చందంగా పోలీసులకు హంతకులు సవాల్ విసురుతున్నారు...మిస్టరీగా మహిళ హత్యకు గురైతే ఇప్పటి వరకు కారకులను పోలీసులు పట్టుకోకపోవడంతో ప్రజల నుండి విమర్శలు ఎదురవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్తీపూర్ గ్రామ శివారులో గతేడాది నవంబర్ 30న జరిగిన మహిళ దారుణ హత్య కేసు నేటికీ మిస్టరీగానే మిగిలి పోయింది. హంతకులు పథకం ప్రకారం మహిళను హత్య చేసి మృతదేహంపై పెట్రోలు పోసి నిప్పంటించి కాల్చివేశారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన పోలీసులు మొదటగా ఆ మృతదేహాన్ని గుర్తు తెలియని మహిళ శవంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ మరుసటి రోజే మృతదేహం యొక్క ఆచూకి లభించింది. సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలానికి చెందిన గొల్ల లలిత (50)గా పోలీసుల దర్యాప్తులో తేలింది. అయితే ఆ మహిళను హత్య చేసిన హంతకులు మాత్రం ఎవరనేది పోలీసులు ఇప్పటికీ కనుగొనలేకపోయారు. హంతకులను పట్టుకునేందుకు



పోలీసులు రెండు నెలలుగా చెమటోడుస్తున్నారు. అయినప్పటికీ ఆ హంతకులు ఎంతో చాకచక్యంగా పోలీసుల కళ్లు గప్పి తప్పించుకు తిరుగుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు గట్టి నిఘా పెట్టి ప్రయత్నిస్తే హంతకులను పట్టుకొని బాధితులకు న్యాయం చేసినవాళ్ళవుతారని విమర్శిస్తున్నారు.



# సెంట్రల్ జైలు ఆకస్మిక తనిఖీ


- జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్
- ఖైదీలకు అందుతున్న సదుపాయాలపై ఆరా
- నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచన

**సంగారెడ్డి ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ )** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ కందిలో ఉన్నటువంటి సంగారెడ్డి సెంట్రల్ జైలునుఆకస్మికంగా తనిఖీ చేశారు. న్యాయమూర్తి సెంట్రల్ జైలు నందు ఉన్న బ్రేరక్‌లు, గదులు, వంట గది, బాత్రూంలు జైలు ఆవరణ మొత్తం తిరిగి పరిశీలించి ఖైదీలను జైలులో ఉన్న సదుపాయాలను, భోజనం గూర్చి అడిగి తెలుసుకున్నారు.ఖైదీలకు అవసరాలు, సదుపాయాలు అన్ని అందించేలా చూడాలని జైలు సూపరింటెండెంట్‌కు సూచించారు. బెయిల్, ములాఖత్,న్యాయ సేవల గురించి ఖైదీలకు వివరించారు. ఖైదీలకు పెడుతున్న భోజనం రుచి చూడడం జరిగినది .ఖైదీల కోసం వండే కూరగాయలు, బియ్యం, ఉన్న రూమ్ ని కూడా తనిఖీ చేయడం జరిగింది. జైల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ కూడా పరిశీలించడం జరిగింది.ఈ తనిఖీలలో జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వెస్లీ ఉద్యోగుల గ్రాట్యుటీకి ఎగనామం!

- 30 శాతం చెల్లింపుతో దగా చేస్తున్న యాజమాన్యం
- ఏళ్ళ తరబడి బాధితులకు అందని గ్రాట్యుటీ సొమ్ము
- సత్తువ కోల్పోయి.. మృత్యువాత పడుతున్న ఉద్యోగులు
- రాష్ట్ర వ్యాప్తంగా 33 యూనిట్లలో వందలాది బాధితులు
- కోట్లలో ఉద్యోగుల గ్రాట్యుటీ ఏమైనట్లు ?
- పోరాటానికి సిద్ధమవుతున్న బాధితులు



[3219]

(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
WEDNESDAY, THE TWENTY SIXTH DAY OF JULY
TWO THOUSAND AND TWENTY THREE
:PRESENT:
THE HONOURABLE SMT JUSTICE P.MADHAVI DEVI
WRIT PETITION NO: 19739 OF 2023

Between:

1. K Lakshmi Nageswari, W/o K Suryanarayana
2. Sunanda Suvarnaraj, W/o P Suvarnaraj
3. Lalitha Jaya Raj, W/o B Jaya Raj
4. Indeevaram A Rao, W/o Y R Amrutha Rao
5. Vinoda Wesley, W/o M J S Wesley
6. C K S Dass Babu, W/o Rev Dr Dass Babu
7. Grace Premanandam, W/o Late V S Premanandam
8. S Jagdish Prasad, W/o K Jagadish Prasad

Petitioners

AND

1. The Principal Secretary to Government Education SE Department, Secretariat Buildings Hyderabad 500022
2. Regional Joint Director of School Education Government of Telangana, Red Hills, HYDERABAD 500004,
3. The Education Secretary, Medak Diocese Secunderabad 500003
4. Wesley Boys High School, Pentherghost Road Secunderabad Represented by its Principal Correspondent

Respondents

WHEREAS the Petitioners above named through their Advocate Sri. M VENKANNA presented this Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue writ or writs or order or orders more particularly in the nature of a Writ of Mandamus declaring the inaction of the Respondent 1 and 2 to implement the judgment and orders of this Hon'ble Court dated 11-12-2018 in W.P.No.22744 of 2006 wherein it was directed to examine the case of the Petitioners in terms of Rules framed under A.P Education Act and in not causing an inquiry into the affairs of Respondent 3 and 4 in the ensuing inquiry if it emerged that the Petitioners are entitled for payment of monthly pension appropriate action be initiated against the Respondent No.3 and 4 for non payment of pensionary benefits to the Petitioners and further direction of this Court that Respondent No.1 and 2 shall examine the case of Petitioners by duly taking into account Para 7 of Counter Affidavit filed before this Hon'ble Court;

AND WHEREAS the High Court upon perusing the petition and affidavit filed herein and upon hearing the arguments of Sri M VENKANNA Advocate for the

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) దయాసిస్ పరిధిలో వెస్లీ విద్యాసంస్థలు తెలంగాణ వ్యాప్తంగా పనిచేస్తున్నాయి. ఇందులో ఉపాధ్యాయులుగా పనిచేసిన వారు పదవీ విరమణ పొందిన తర్వాత వారికి చెల్లించాల్సిన గ్రాట్యుటీ మొత్తం చెల్లించకుండా వెస్లీ యాజమాన్యం సతాయింపులకు గురి చేస్తుందని పలువురు వాపోతున్నారు. ఏళ్ళ తరబడి గ్రాట్యుటీ కోసం చెప్పులరిగేలా తిరిగినా రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తోంది. దీంతో విసిగిపోయిన పలువురు కోర్టులను ఆశ్రయించారు. ఇందుకు సంబంధించిన కేసులు హైకోర్టు, సుప్రీంకోర్టులో సైతం నడుస్తున్నాయంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు వెస్లీ యాజమాన్యాలు వందశాతం గ్రాట్యుటీ చెల్లించకుండా ఎందుకు వేధిస్తున్నారో అర్థంగాని ప్రశ్న. వారివద్ద నిధులు లేవనే సమస్యను సాకుగా చూపిస్తూ యాజమాన్యం తప్పించుకుంటుందనే విమర్శలున్నాయి. పదవీ విరమణ పొందాక వారికి కేవలం 30 శాతం మాత్రమే గ్రాట్యుటీ చెల్లించి మిగతా సొమ్మును ఇవ్వకుండా తమ శ్రమను దోచుకుంటున్నారని పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు. మరో దారుణమైన విషయం ఏమిటంటే గ్రాట్యుటీ పూర్తిగా రాకుండానే చాలామంది తనువు చాలించారు. మరికొందరు ఇంకా తమ సొమ్ము వస్తుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. యాజమాన్యాలతో పోరాడే సత్తువ లేక, మరికొందరు యాజమాన్యాలు డబ్బు ఇవ్వదని నిశ్చయానికి వచ్చి ఊరకుండిపోతున్నారు. మరికొందరు మాత్రం తమకు న్యాయం జరగాల్సిందేనని పోరాడుతున్నారు.

## తప్పుల తడకగా గ్రాట్యుటీ..?

వెస్లీ సంస్థల్లో పనిచేసి పదవీ విమరణ పొందిన ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ విషయంలో కూడా తప్పుడు లెక్కలు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి గ్రాట్యుటీని నెలవేతనం, పనిచేసిన ప్రతి సంవత్సరానికి 15 రోజుల వేతనానికి సమానమైన సొమ్ము, పనిచేసిన సర్వీసు కాలంను గుణించి వచ్చిన మొత్తాన్ని నెలలో 26 రోజుల పనిదినాలుగా తీసుకొని భాగించగా వచ్చిన మొత్తం గ్రాట్యుటీగా పరిగణ◌స్తారు. అయితే ఇందులో నెల వేతనంలో బేసిక్ సాలరీ, డీఏ, కమిషన్ కలుపుకొని ఉంటుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి బేసిక్ సాలరీ రూ.15వేలు ఉంటే సర్వీసు కాలం 35 సంవత్సరాలు అనుకుంటే ఈ రెండు గుణిస్తే 15,000*35=5,25,000 అవుతుంది. 15 రోజుల చొప్పున కాబట్టి 5,25,000*15=78,75,000 అవుతుంది. నెలకు 26 పని దినాలతో ఈ మొత్తాన్ని భాగిస్తే అనగా 78,75,000/26=3,03,846.15 వస్తుంది. ఇది 15వేల బేసిక్ సాలరీపై 35 ఏళ్ళ సర్వీసు కాలానికి వచ్చే డీఏ అన్నమాట. ఉద్యోగి చివరి బేసిక్ సాలరీ, డీఏ, కమిషన్ కలుపుకొని గ్రాట్యుటీని అందిస్తారు. అయితే వెస్లీ యాజమాన్యం మాత్రం కేవలం బేసిక్ సాలరీపైనే లెక్కలు వేసి అందులో కూడా 30 శాతం మాత్రమే చెల్లించడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తున్నారు.

గ్రాట్యుటీ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న పదవీ విరమణ పొందిన వెస్లీ ఉద్యోగులు...(ఫైల్)



## పోరాటానికి సిద్ధమవుతున్న బాధితులు

న్యాయపరంగా తమకు రావాల్సిన వంద శాతం గ్రాట్యుటీ చెల్లించడంతో వెస్లీ సంస్థల యాజమాన్యం వేధింపులకు గురి చేస్తుందని, వెంటనే తమకు ఇవ్వాల్సిన సొమ్మును చెల్లించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కోర్టుల వెంట తిరుగుతున్నామని, ఇప్పటికైనా వెస్లీ సంస్థలు తమకు వంద శాతం గ్రాట్యుటీ చెల్లించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించడానికి వెనుకాడమని హెచ్చరిస్తున్నారు

## ఆలస్యమైనా చెల్లిస్తున్నాం... విమల్ సుకుమార్, దయాసిస్ ట్రెజరర్

వెస్లీ విద్యాసంస్థల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లిస్తున్నాం. కొంత ఆలస్యమై నప్పటికీ అందరికి అందిస్తున్నాం. కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవమే. అయినప్పటికీ గత రెండు సంవత్సరాలుగా మేమే ఉద్యోగులను పిలిచి గ్రాట్యుటీ సొమ్ము అందజేస్తున్నాం. ఎవరైనా ఉద్యోగులు చనిపోయినా వారి కుటుంబ సభ్యులకు అందిస్తాం. ఏదైనా కమిటీ నిర్ణయం మేరకే నడుచుకుంటాం.






గ్రాట్యుటీ ఇవ్వాలని ఆందోళన చేస్తున్న పదవీ విరమణ పొందిన వెస్లీ ఉద్యోగులు...(ఫైల్)

## రాష్ట్రంలో 33 సంస్థల్లో బాధితులు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 వెస్లీ విద్యాసంస్థలు నడుస్తున్నాయి. అన్ని విద్యాసంస్థల్లో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు గ్రాట్యుటీ చెల్లింపులో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. తూతూ మంత్రంగా లక్షలోపు చెక్కులను అందించి ఆ తర్వాత చుక్కలు చేపిస్తున్నారనేది ఆరోపణ. ఈ వ్యవహారం చాలా సంవత్సరాలుగా కొనసాగుతుందని, గ్రాట్యుటీ అందకుండానే పలువురు మృతి చెందిన దాఖలాలు కూడా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 33 వెస్లీ సంస్థల్లో దాదాపుగా 300-400 వరకు బాధితులు ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన వారందరికి కేవలం 30 శాతం గ్రాట్యుటీ ఇస్తుండగా ఇంకా సుమారుగా రూ.40-50 కోట్ల గ్రాట్యుటీ చెల్లించాల్సి ఉందని తెలుస్తోంది.

# నామినేషన్ల ప్రక్రియ షురూ




- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగుగు
- టీచర్స్ స్థానానికి ముగ్గురు నామినేషన్లు
- మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు
- నామినేషన్లు స్వీకరించిన ఎన్నికల అధికారి పమేలా సత్పతి

**మెదక్, ఫిబ్రబరి 3 సిరిన్యూస్ :** మెదక్-నిజామాబాద్- కరీంనగర్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లోనూ నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 13సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్లను స్వీకరించారు. సోమవారం నాడు రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ నామినేషన్ల స్వీకరణ అనంతరం మాట్లాడుతూ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు తాను రిటర్నింగ్ అధికారిగా, వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. 8, 9 తేదీల్లో ప్రభుత్వ సెలవులు ఉండడం వల్ల నామినేషన్లు స్వీకరణ జరగదని, ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈనెల 11న నామినేషన్ల పరిశీలన, 13 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉంటుందని పేర్కొన్నారు. మార్చి 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సందేహాలను నివృత్తి చేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేశామని చెప్పారు. అభ్యర్థులు రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు వారి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నియమావళి తూ.చ తప్పకుండా పాటించాలని ,ర్యాలీలు, సమావేశాలు, సభలు తదితర వాటికి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆమె కోరారు .నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు, సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు

## గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్థానానికి

కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన సిలివేరు శ్రీకాంత్ అనే అభ్యర్థి ఇటు గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. అదేవిధంగా జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన దూడ మహిపాల్, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెంకు చెందిన గవ్వల లక్ష్మి, మేడ్చల్ కు చెందిన కంటే సాయన్న గ్రాడ్యుయేట్ స్థానానికి ఒక్కొక్క సెట్ నామినేషన్ వేశారు. హైదరాబాద్ కు చెందిన చాలిక చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ స్థానానికి రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అలాగే అదిలాబాద్ కు చెందిన మంచికట్ల ఆశమ్మ ఒక సెట్టు నామినేషన్ దాఖలు చేశారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ కి ముగ్గురు

టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కూర రఘోత్తంరెడ్డి, చాలిక చంద్రశేఖర్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ఒక్కొక్క సెట్టు నామినేషన్, సిలివేరు శ్రీకాంత్ రెండు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. ఆయా అభ్యర్థుల నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పమేలా సత్పతి నామినేషన్లను స్వీకరించారు. పోలీసులు ఈ మేరకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు సిబ్బందిని అందుబాటులో ఉంచారు. కలెక్టర్ పమేలా సత్పతితో పాటు డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ ఆర్డిఓ కే మహేశ్వర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

- ఎంపీలు, కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నట్లు..
- ఒక్క ప్రాజెక్టు తెచ్చే దమ్ములేదు
- లక్షల్లో పన్ను కడుతున్నా గుండు సున్నా ఇచ్చింది
- విభజన హామీలు తుంగలో తొక్కారు
- ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలి
- ఎమ్మెల్యే సంజీవరెడ్డి, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి
- కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా నరేంద్ర మోడీ, నిర్మలా సీతారామన్ దిష్టిబొమ్మలు దగ్ధం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ )** పీసీసీ అద్యేక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఆదేశాల మేరకు సోమవారం సంగారెడ్డి లో అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది .ఈ సందర్భంగా నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కేంద్రం మన రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు లక్షల రూపంలో పన్నులు కడుతున్న మనకు మాత్రం గుండు సున్నా ఇచ్చింది అన్నారు విభజన హామీలను కూడా తుంగలో తొక్కిందన్నారు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం నుండి 8 మంది ఎంపీలు అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు కానీ తెలంగాణా కు మాత్రం కొత్తగా ఒక్క ప్రాజెక్ట్ ఒక్క రూపాయి కూడా తెచ్చే దమ్ము లేదు అన్నారు. తెలంగాణ ప్రజలకు బీజేపీ క్షమాపణ చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు బ్లాక్ కాంగ్రెస్ అద్యేక్షులు రఘు గౌడ్ సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, ఆత్మకమిట ఛైర్మెన్ ప్రభు సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్ సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సడకుల కుమార్, సదాశివపేట పట్టణ అద్యేక్షులు మునిపల్లి సత్య నారాయణ కంది మండల అద్యేక్షులు మోతి లాల్ నాయక్ నాయకులు బొంగుల రవి,కిరణ్ గౌడ్,కూన సంతోష్, షఫీ, మహేష్,కసిని రాజు,తహెర్



పాషా,అరిఫ్,అర్జున్, నరేన్, చిత్తరి యాదగిరి,సునీల్ రాజంపేట శ్రీను,కుతుబ్, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంను పరిశీలించిన సంగారెడ్డి ఆర్డిఓ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ )** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ మండల కేంద్రంలో గల ది నెక్స్ట్ వృద్ధాశ్రమాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశాల మేరకు సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి సోమవారం సందర్శించారు. . ఆశ్రమంలో గల వృద్ధులతో ముఖ ముఖి సమావేశం నిర్వహించి ఆశ్రమంలోని వృద్ధుల యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు.ఆశ్రమం నిర్వహణలో ఏదయినా ఇబ్బందులు ఉంటే తెలియ చెయ్యాల్సింది గా నిర్వాహకులకు సూచించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కూమరి ,అమీన్ పూర్ తహసీల్దార్ రాధా , ఆశ్రమ నిర్వాహకులు యం అరుణ, వంశీ కృష్ణ, మండల గిర్ద వార్లు పాల్గొన్నారు.







# ముదిరాజులలో ఐక్యత పెరుగుతుంది

- శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్

మనోహరాబాద్, ఫిబ్రవరి 3. సిరి న్యూస్: ముదిరాజుల ఆరాధ్య కుల దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయాల నిర్మాణంతో ముదిరాజులలో ఐక్యత పెరుగుతుందని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో ముదిరాజుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం ఆలయ గర్భగుడి, అంతరాలయం గడపల ప్రతిష్టాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ తో పాటు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొని ఘనంగా పూజ నిర్వహించారు. డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ముదిరాజుల సంఖ్య పెరిగిందని ఇందుకోసం గ్రామ గ్రామాన పెద్దమ్మ తల్లి దేవాలయాలను నిర్మిస్తున్నారని, దీంతో ముదిరాజులలో ఐక్యత పెరిగిందని ఆయన గుర్తుచేశారు. సంఘం సభ్యులకు కోరిక మేరకు తనకు వచ్చే ఎమ్మెల్సీ కోటా కింద రూ. 10 లక్షల నిధులతో గ్రామంలో ముదిరాజ్ మినీ ఫంక్షన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని బండ ప్రకాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి, సంఘం అధ్యక్షుడు కరాటే మల్లేష్, సభ్యులు నరేష్, శ్రీశైలం, బాలరాజు, సత్యనారాయణ, రాజు, నాగరాజు లతోపాటు బిజెపి రాష్ట్ర నాయకుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిటుకుల మహిపాల్ రెడ్డి, ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు జావిద్ పాషా, గణేష్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు నాగభూషణం, కూచారం నరేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల బిసి-డి కోసం

### ఇక ఉద్యమమే...

ముదిరాజుల హక్కుల సాధన కోసం, బీసీ ఏ లో ఉన్న ముదిరాజ్ లను బీసీ డీలోకి మార్చడానికి ప్రభుత్వంపై ఇక ఉద్యమం తప్పదని శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి ముదిరాజ్లను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమం చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు జరిగిన ఉద్యమ ఫలితంగా రాష్ట్రంలో 6వేలకు పైగా ముదిరాజ్ సంఘాలను మత్స్యకార సొసైటీలో చేర్చామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ సహకారంతో హైదరాబాదులో ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి కోట్ల రూపాయలు విలువచేసే ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించుకున్నామన్నారు. త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

## వార్డు ప్రజలకు రుణపడి ఉంటా

- మాజీ కౌన్సిలర్ నశ్రీన్ నసీరుద్దీన్



సదాశివపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్) : సదాశివపేట పట్టణంలోని నాలుగవ వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ నశ్రీన్ నసీరుద్దీన్‌ను ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది. వార్డుకు చెందిన పలువురు మాట్లాడుతూ మా మాజీ కౌన్సిలర్ నస్రీన్ నసీరుద్దీన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వార్డును ఎంతగానో అభివృద్ధి పరిచారన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ నస్రీన్ నసిరుద్దీన్ మాట్లాడుతూ వార్డు ప్రజలు తను పదవిలో ఉన్నప్పటి నుంచి ఎంతగానో వార్డు ప్రజలు సహకరించారని వారి సహకారం వల్లనే నాల్గవ వార్డు అభివృద్ధి పథంలోకి దూసుకెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో డప్పు నర్సింలు, బాబేష్, కరీం, కామీల్,రహమత్, మోసిన్, ఖదీర్, మహబూబ్, షారు మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువుల సంరక్షణకు చర్యలు చేపడతాం

- రామయంపేట్ అటవీశాఖ అధికారి విద్యాసాగర్



రామయంపేట ఫిబ్రవరి 3 (సిరి న్యూస్)

అడవి ప్రాంతీయ సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రామాయంపేట అటవీ రేంజ్ అధికారి విద్యాసాగర్ అన్నారు. నార్సింగి మండలం వల్లూరు 44 జాతీయ రహదారిపై గత నెల 30న రాత్రి సమయంలో అడవిలో నుండి చిరుత పులి రోడ్డు అవుతలి వైపునకు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందిందని తెలిపారు.ఈ నేపథ్యంలో జాతీయ రహదారి అధికారులు అటవీ జంతువుల సంరక్షణ కోసం అండర్ పాసులు నిర్మాణం చేపట్టాలని అయన తెలిపారు.కొన్ని అడవి జంతువులు రాత్రి వేళలో వాటి ఆహారం కోసం, నీటి కోసం రోడ్లు దాటుతున్న క్రమంలో అనేక జంతువులు రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృతి చెందుతున్నాయని అయన తెలిపారు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని జాతీయ రహదారి అధికారులు వెంటనే అండర్ పాసులు నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని,అటవీ ప్రాంతంలో జంతువుల ఫోటోలతో కూడిన బోర్డులు పెట్టాలని,అదేవిధంగా అటవీ ప్రాంతంలో జంతువుల సంరక్షణ కొరకు ఫెన్సింగ్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు.

## మూడునెలల నుంచి జీతాలు నిల్




- ఆందోళనలో మున్సిపల్ కార్మికులు

అందోల్, ఫిబ్రవరి 3 సిరి న్యూస్ : అందోల్ జోగిపేట మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులు మూడు నెలల నుంచి ఇప్పటివరకు జీతాలు లేక అల్లాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకటో తారీకే జీతాలు ఇస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ఇప్పుడు వేయడం లేదని ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ కార్మికులు చాలా తక్కువ జీతాలతో జీవనం కొనసాగించడం చాలా దారుణంగా ఉందన్నారు, తక్కువ జీతాలైన టైంకు అందక వాళ్లు అప్పుల బాధకు గురవుతున్నారని తెలియజేస్తున్నారు. మమ్మల్ని అర్థం చేసుకొని మాకు టైం కీ జీతాలు వస్తే బాగుంటాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేల కాగానే మాకు చిట్టీలు, ఈఎంఐలులు చాలా చాలా కట్టాలి స్కూల్ ఫీజ్ ఎన్నో ఇబ్బందులు జీతాలు రాక పడుతున్నామని వాళ్ళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



శివంపేట్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్ ): శివంపేట్ మండల కేంద్రంలోని బౌరంపేట ముత్తమ్మ అనారోగ్యం బాగా లేక మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు ,మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా 5000 వేల రూపాయలు, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య, వార్డు సభ్యులు బాసంపల్లి పోచగౌడ్, వంజరి కొండల్, కుంట రాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామా గౌడ్, లస్కరి నర్సింలు, వర్రే శ్రీనివాస్ యాదవ్, కుంట లింగం, ఎర్ర పోచయ్య, పెద్ద కోళ్ల ప్రవీణ్, పెద్దకోళ్ల ప్రశాంత్, పెద్దకోళ్ల పోచయ్య,పెద్ద కోళ్ల నవీన్,పెద్ద కోళ్ల జగదీష్,కుంట మైసయ్యా,తదితరులు పాల్గొన్నారు.





# సరస్వతీ మాత ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసాలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ ): వసంత పంచమి సందర్బంగా సంగారెడ్డి పట్టణం లోని సరస్వతి నగర్ శ్రీ విద్యా సరస్వతి మాతా దేవాలయం లో వైభవం గా జరిగిన వసంత పంచమి వేడుకలు ఈ సందర్బంగా ఆలయ అర్చకులు మీనా నాథ్ శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారికీ కుంభభిషేకం, మంగళ హరతులు, కుంకుమర్చనలు, సామూహిక అక్షరాభ్యాసలు, నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో సంగారెడ్డి పరిసరాల భక్తులు భారీగా పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ లో తీర్ద ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్బంగా ఆలయ వ్యవస్థ పాక అధ్యక్షులు కోడిదే లింగమ్మ యాదగిరి ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు గత ఇరవై ఏండ్లుగా దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. నేటి కార్యక్రమం లో నిర్వాహకులు గా ఆలయ కమిటీ సభ్యులు కాలనీ వాసులు శ్రీధర్ మహేంద్ర, వినయ్, తాండ్ర రాజు, కుమార్, ప్రమోద్, బాబన్న, మారుతీ, సుమన్, సాయి,జయం యూత్ సభ్యులు సుభాష్, పవన్, హన్మంత్,మహిళా కమిటీ సభ్యులు శ్రీనిత దేవి, సంతోషి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా వసంతి పంచమి వేడుకలు

రామాయంపేటఫిబ్రవరి 3 (సిరి న్యూస్): విద్యతోపాటు సంస్కారం నేర్పించడానికి సరస్వతి శిశు మందిర్ కృషి చేస్తుందని మాజీ సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్యులు వీరారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అశోక్ సింగల్ సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక ప ూజ కార్యక్రమం చేయడంతో పాటు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యాపీఠం ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ 1972 నుండి చిన్నారులకు విద్యార్థులకు ఆత్మీయ ఆధ్యాత్మిక మానసిక వికాసం కోసం కృషి చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల ఆచార్యులు12 వేల శిశు మందిరంలో విద్యార్థులకు విద్యనందిస్తున్నట్లుగానే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల ఆచార్యులు కవిత, పండరినాథ్ తదిరులు పాల్గొన్నారు.

## శిశు మందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్):
వసంత పంచమి పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో సోమవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో హోమం, సరస్వతి మాతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, మాజీ ఎంపీటీసీలు నాయకులు సుభాష్ గౌడ్, దత్తు, విగ్రా రాజన్ గౌడ్, ప్రబంధకారిని సభ్యులు జంగం రాఘవులు, బుగుడాల సాయిలు, పున్నయ్య, రామచంద్ర చారి, ప్రధానాచార్యులు వీరప్ప, అధిక సంఖ్యలో చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- తహసీల్దార్ రజనీకుమారి



రామాయంపేట ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామాయంపేట తహసీల్దార్ రజని కుమార్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమ వారం మండల వ్యాప్తంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి వచ్చాయని తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు నేరుగా తమకు అందజేయాలని,ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆమె సూచించారు.

## లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకల గోడపత్రిక ఆవిష్కరణ

మాసాయిపేట్ ఫిబ్రవరి 3 సిరి న్యూస్ : మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్లో నిర్వహించే హలో మాదిగ చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి పిలుపునిచ్చారు. మాసాయిపేట మండల కేంద్రంలో సోమవారం గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తుందనిఅన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ, ముక్క వినోద్ మాదిగ, శరత్ మాదిగ, నరేష్ మాదిగ, శివశంకర్ మాదిగ,ఆంజనేయులు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



రామయంపేటఫిబ్రవరి 3 (సిరి న్యూస్): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 తేదీన వేలగొంతులు..లక్షడప్పులు కార్యక్రమానికి సంబంధించి సోమవారం రామాయంపేటలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. రామాయంపేట, మెదక్ జిల్లా వ్యాప్తంగా మాదిగ మాజీ ఉప కులాలు నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో నుండి ప్రతి కుటుంబంలోని డప్పు సంకకు వేసుకొని ఒకరు తరలి రావాలి హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో పాతూరి రాజు మాది,గ లద్ద నర్సింహులు మాదిగ, మల్యాల కిషన్ మాదిగ, బొర్ర అనిల్ మాదిగ, ఎర్ర దుర్గం మాదిగ, గంగాపురం సంజు మాదిగ, ఎర్ర నరేష్ మాదిగ, అక్కిరిగారికి రాజు మాదిగ, రమేష్ మాదిగ, చిప్పకు సంపత్ మాదిగ, ఎర్ర రాములు మాదిగ పాల్గొన్నారు.




## నూతన కమిషనర్‌కు సన్మానం

జిన్నారం, ఫిబ్రవరి 03 సిరి న్యూస్ : జిన్నారం మండలం లోని నూతనంగా ఏర్పడిన గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ గా జైత్రం నాయక్ గురువారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మాదారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ మర్యాద పూర్వకంగా కమిషనర్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బజరంగ్ బాబురావు అరుణ్ పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ షాప్‌ను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి, ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ )
సంగారెడ్డిలో టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సంగారెడ్డి బైపాస్‌లో శ్రీ లక్ష్మీ నరసింహ డ్రై ఫ్రూట్స్ షాప్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్ నాగరాజు, రమేష్ రెడ్డి గఫార్ నవీన్ మిత్రుడు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయంలో వైభవంగా బోనాలు

మెదక్ రూరల్, ఫిబ్రవరి 3 సిరి న్యూస్: మెదక్ మండల పరిధిలోని మాచవరం, మంబోజిపల్లి గ్రామ శివారులోని కొయ్యగుట్టపై కొలువు దీరిన మల్లన్న ఆలయం లో సోమవారం మల్లన్న స్వామి జాతర అంగరంగ వైభవంగా కొనసాగింది. స్వామికి ఉదయం నుండే పంచమృతాల లో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన, రుద్రహోమము,సాయంత్రం అగ్నిగుండము, స్వామి వారికి మహిళలు బోనాలతో ఒగ్గు కళాకారులు, నృత్యాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.



# మల్లన్న నామస్మరణతో మార్మోగిన కొమురవెల్లి

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం

సిద్దిపేట, ఫిబ్రవరి 2 సిరి న్యూస్: : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు మల్లన్నక్షేత్రానికి భారీగా తరలివస్తున్నారు. 3వ ఆదివారం స్వామి వారి నామస్మరణలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. ఆదివారం సందర్భంగా 30వేల మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. శనివారం రాత్రి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఆదివారం వేకువజామున నిద్ర లేచి పవిత్ర స్నానం ఆచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల పాటు వేచి ఉన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, పట్నం, మరికొందరు తాము బస చేసిన గదుల వద్ద, మహామండపంలో పట్నాలు వేయించి మొక్కులు



తీర్చుకున్నారు.అంతేకాకుండా మరికొందరు గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకోవడంతో పాటు కోరిన కోరికలు తీర్చాలని వేడుకున్నారు. కొందరు భక్తులు అమ్మవార్లకు ఒడి బియ్యం, మల్లన్నకు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించడంతో పాటు గుట్ట పై ఉన్న ఎల్లమ్మకు ఒడి బియ్యం పోసి బోనం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి సమస్యలు తలేత్తకుండా ఈవో కే.రామాంజ నేయులు, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శ్రీరాములు, సురేందర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, పాలక మండలి సభ్యులు, సిబ్బంది,అర్చకులు, ఒగ్గు పూజారులు భక్తులకు సేవలందించారు.



# వైభవంగా పుష్కర బ్రహ్మోత్సవాలు

- ప్రత్యేక పూజలు చేసిన మైనంపల్లి హనుమంతరావు

రామాయంపేటఫిబ్రవరి 3 (సిరి న్యూస్): రామాయంపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పుష్కర బ్రహోత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి.ఈ సందర్భంగా శ్రీ పద్మావతి గోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వసంత పంచమి కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కళ్యాణం నిర్వహించడం జరిగింది.ఈ పుష్కర బ్రహోత్సవాలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,అల్లాడి వెంకటేష్,యుగంధర్ రావు,విప్లవ కుమార్,డాకి స్వామి, మహేందర్ రెడ్డి,దేమే యాదగిరి,ఎనిశెట్టి అశోక్ ఆలయ కమిటీ నిర్వాహకులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

సదాశివపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో నూతనంగా స్థాపించిన శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ మరియు శిఖర, ధ్వజస్తంభ, ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని స్వామివారికి దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఎల్లారం గ్రామంలో ఇంత చక్కటి ఆలయాన్ని మరియు ధ్వజస్తంభమును ఏర్పాటు చేసినటువంటి శ్రీ హనుమాన్ భక్తులందరికి శుభాభివందనాలు తెలియజేస్తూ, దైవ మార్గమే మనసుకు, మనిషికి, ప్రశాంతత నిస్తుందన్నారు. ఇట్టి మహోన్నతమైన కార్యక్రమానికి కృషి చేసినటువంటి ప్రతి ఒక్క భక్తునికి ఆంజనేయ స్వామి యొక్క ఆశీర్వచనాలు ఎల్లప్పుడూ ఉండాలని, ఆ ఆంజనేయ స్వామిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికసంఖ్యలో ఎల్లారం గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): మండలంలోని ఉత్తులూరు గ్రామంలో ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఇంటింట్లో నుంచి మహిళలు బోనాలను ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, శివసత్తుల నృత్యాల నడుమ ఊరేగింపు కోలాహలంగా జరిగింది. అనంతరం ఎల్లమ్మ ఆలయానికి బోనాలు, తీసుకెళ్లి ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. మహిళలు ప్రత్యేక పూజలు చేసి ఒడి బియ్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు అన్యాయం

- ఆవుల రాజిరెడ్డి





నర్సాపూర్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లులో తెలంగాణకు అన్యాయం జరిగిందని బడ్జెట్ లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని బడ్జెట్ కు వ్యతిరేకంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిం ది అనంతరం నర్సాపూర్ చౌరస్తాలో మానవ హారంగా ఏర్పడి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో అంకెలను చూసి చిన్న పిల్లవానికి కూడా అర్థం అవుతుందని తెలంగాణకు రావలసిన వాటా రాకుండా తుంగలో తొక్కేశారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ప్రభుత్వాన్ని ప్రజలను ఇబ్బంది పెట్టడానికి బడ్జెట్ కేటాయించడంలో వివక్షత చూపారు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ తెలంగాణలో వస్తుందని బిజెపి టీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా కావాలని డ్రామాలు చేస్తున్నాయి రాబోయే స్థానిక ఎన్నికల్లో ఈ అన్యాయం గురించి ప్రజలలో తీసుకెళ్తామని అన్నారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వృద్ధి రేటు 5. 1 గా ఉంటే దానిలో సగం 2.1 వాటాను కూడా కేటాయించలేదని తెలంగాణ ప్రజలు అంటే చులకనగా చూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేశం వివిధ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యకర్తలుపాల్గొన్నారు

# ఘనంగా చింత సాయినాథ్ జన్మదిన వేడుకలు




సదాశివపేట, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ జన్మదినం సందర్భంగా 6వ వార్డు ఇన్చార్జి నాగుల విజయ్ కుమార్, 19వ వార్డు ఇన్చార్జి బరాడి శివ చింత సాయినాథ్ ఘనంగా నిర్వహించారు. సాయినాథ్‌కు పూలమాలవేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణిలో సమస్యల వెల్లువ

- గైర్హాజరైన అధికారులు




ఝరాసంగం ఫిబ్రవరి 3 సిరి న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులు ఎంపీడీవో సుధాకర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మాచనూరు గ్రామానికి చెందిన రైతు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటిన మామిడి మొక్కలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని పలుమార్లు సంబంధింత అధికారులను కోరగా పట్టించుకోవడం లేదంటూ, ఏపీవో, టీఏ, జేఈ లపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వినతి పత్రాన్ని అందజేశారు.ప్రజావాణి కార్యక్రమానికి గైహాజరు ఐన అధికారుల విషయమై సిరి న్యూస్ ప్రతినిధి ఎంపీడీవోను వివరణ కోరగా తమ బాధ్యతలను విస్మరించిన అధికారులపై ఉన్నతాధికారులకు తెలియజేశామని సమాధానమిచ్చారు.

## మృతురాలు కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత



రామయంపేట ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): రామాయంపేట పట్టణానికి సంబంధించిన కోనాపురం పోచవ్వ అనే వృద్ధురాలు మల్లెచెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు రామాయంపేట వాసి పుట్టి సందీప్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వాళ్ళని ఓదార్చారు. రూ.5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాయంపేట పట్టణానికి సంబంధించిన రజక కులస్తులు, ముతర్గల్ల పోచయ్య, రాములు, మ్యాథరి కిషన్, కోనాపురం మల్లేశం, కోనాపురం స్వామి, గల్లి వాసులు వంశీ, తమ్మలి నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి లక్ష
# పుష్పార్చన



శివంపేట్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్ ): మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముట్ల పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, సరస్వతి అమ్మవారి అభిషేకం, లక్షపుష్పార్చన, సరస్వతీ దేవి హవ నము, కుంకుమార్చన చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనం తరం గోపారపు సులోచన సత్యానారాయణ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



## మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ సేవలు
# మరిచిపోలేనివి

కొల్చారం, ఫిబ్రవరి 3 సిరి న్యూస్: మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ తెలంగాణ రాష్ట్రానికి చేసిన సేవలు మరువ లేనివని కొల్చారం మండల మాజీ జడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ అన్నారు. సత్యనారాయణ దశదిన కర్మ సందర్భంగా వరియంతం, కొల్చారం గ్రామాలనుండి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈసందర్భంగా రవితేజ రెడ్డి, సంతోష్ కుమార్‌లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశారన్నరు. మాజీ ఎమ్మెల్సీ



సత్యనారాయణ తన ఎమ్మెల్సీ పదవీకాలం ఇంకా ఆరు సంవత్సరాలు ఉన్న మాజీ ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు పిలుపుమేరకు వెంటనే పదవి త్యాగం చేశారన్నారు. ఆది సత్యనారాయణ, కన్నయ్య, వాళ్ళ సత్యనారాయణ, గోవర్ధన్ పాల్గొన్నారు.

## జాతర మహోత్సవానికి విరాళం
# అందజేసిన పీఏసీఎస్ ఛైర్మన్

శివంపేట్ ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ ): శివంపేట మండల కేంద్రంలోని పాంబండ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వ హిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి శివంపేట మండల పిఎసిఎస్ ఛైర్మన్ చింతల వెంకటరామి రెడ్డి 20వేల రూపాయలు విరాళం అందజేశా రు. శివంపేట మండల పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ్ భాను శ్రీధర్, పెద్ద గొల్ల కృష్ణ యాదవ సంఘం సభ్యు లు, మల్లికార్జున స్వామి జాతర మహోత్సవ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు
# అంతరాయం

- మెదక్ ట్రాన్స్‌కో ఏడీఈ మోహన్‌బాబు

మెదక్ రూరల్, ఫిబ్రవరి 3 సిరి న్యూస్ : మెదక్ మండల పరిధిలోని పాతూర్ సబ్ స్టేషన్ లో వేసవి దృష్ట్యా మరమ్మతులు , పాతూర్ గ్రామంలో వివిధ కరెంటు పనులు చేయనున్న నేపథ్యంలో ఈ సబ్ స్టేషన్ పరిధిలోని పాతూర్, శమ్నాపూర్, గంగాపూర్ మరియు రాయిన్ పల్లి గ్రామాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మెదక్ ట్రాన్స్కో ఏడీఈ మోహన్బాబు, మెదక్ రూరల్ ఏఈ రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ గ్రామాలకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడీఈ, ఏఈలు పేర్కొన్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాల ప్రజలు తమకు సహకరించాలని ఏడీఈ మోహన్‌బాబు, ఏఈ రాజ్ కుమార్ కోరారు.



## మెదక్ జిల్లా బీజేపీ నూతన
# అధ్యక్షుడిగా మల్లేష్ గౌడ్

నర్సాపూర్ ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): మెదక్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షులుగా నియమితులైన వల్దాస్ మల్లేష్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ బిజెపి పెద్దలు కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి గ్రామాలలో తీసుకెళ్ళుతానని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు సరిగా అందడం లేదని విసుగు చెంది వతిరేకిస్తున్నారని దానిని ఆసరాగా చేసుకుని బిజెపి పార్టీనిమరింత బలంగా చేయుటకు తన వంతు కృషి చేస్తానని, వచ్చే స్థానిక ఎన్నికల్లో సర్పంచులు జెడ్పిటిసిలు ఎక్కువగా స్థానాలు గెలిపించుటకు కృషిచేస్తానని నర్సాపూర్ మెదక్ నియోజకవర్గ బిజెపి పార్టీ పెద్దలను కార్యకర్తలను అందరిని కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను అని



అన్నారు. ఈ కార్యక్రమంలో చిలిపిచెడ్ మాజీ బిజెపి అధ్యక్షుడు దశరథ్, ముకుంద సంతోష్, సత్యం కార్యకర్తలు ఉన్నారు.




### వసంత పంచమి సందర్భంగా
## అక్షరాభ్యాసాలు

అందోల్,ఫిబ్రవరి 3 సిరి న్యూస్ : వసంత పంచమి సందర్భంగా జోగిపేట పట్టణం లోని హనుమాన్ ఆలయంలో అక్షరాభ్యాసాలు నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు పిల్లలకు పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ఆధ్వర్యంలో అమ్మ వారికీ కుంబాభిషేకం, మంగళ హారతులు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట పరిసరాల భక్తులు భారీగా పాల్గొన్నారు.



### తనయుడికి అక్షరాభ్యాసం
## చేయించిన కుమ్మరి అశోక్

అందోల్,ఫిబ్రవరి 3 సిరి న్యూస్: వసంత పంచమి సందర్భంగా అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 5వార్డ్కిచెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమ్మరి కుమ్మరి అశోక్ తన వారసునికి సంగారెడ్డిలో ఉన్న వైకుంటపురందేవాలయంలో అక్షరాభ్యాసం చేయించాడు. అనంతరం అశోక్ దంతపులు వసంత పంచమి వేడుకలో పాల్గొన్నారు,సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తమ కుటుంబ ఆధ్వర్యంలో అమ్మ వారికీ కుంభాభిషేకం, మంగళ హారతులు, కుంకుమార్చనలు, సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిసరాల భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయలో తీర్ధ ప్రసాదం తీసుకున్నారు, కార్యక్రమంలో ఆయన వెంట తల్లి నాగమణి, చెల్లి సునీత, బావ గిరి, తమ్ముడు అనిల్ ఆయన వెంట్ట ఉన్నారు.





### సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న
# ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ జనవరి 3 (సిరి న్యూస్) : రాయికోడ్ మండలం రాఘవపూర్‌లో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంలో సోమవారం వసంత పంచమి సందర్భంగా రాఘవపూర్ లోని సరస్వతి అమ్మవారిని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### వైకుంఠపురంలో
## వసంత పంచమి వేడుకలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 3 (సిరి న్యూస్): సంగారెడ్డి పట్టణంలోని వైకుంఠపురంలో సోమవారం వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి ప్రత్యేక పూజలు, హవనము నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు హయగ్రీవ ఇష్టి, స్వామివారికి అశ్వ వాహన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వందలాది మంది విద్యార్థులు హాజరయ్యారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి హంస వాహన సేవ, కళ్యాణోత్సవం, బలిహరణం, తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.







## నూతన ఆటో యూనియన్ ఎన్నిక

అందోల్, ఫిబ్రవరి 3 సిరి న్యూస్: జోగిపేటలో ఆటో అండ్ బులెరా యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జోగిపేటకు చెందిన చోటాఖాన్ ఎన్నికయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మమ్ములను ఎన్నుకున్నందుకు ఆటో కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులు ఖాజా, జనరల్ సెక్రెటరీ శ్యామ్, వీరన్న, ఖలేద్ లను ఎన్నుకున్నారు.





### కుంభమేళాకు
## తరలివెళ్లిన భక్తులు

సంగారెడ్డి,ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ ): శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం కల్పగూరు నుండి మహా కుంభమేళా ప్రయాగ్రాజ్ కు సోమవారం 30 మంది భక్తులు, ఆత్మకూరు నుంచి 20 మంది, వివిధ గ్రామాల నుండి మొత్తం మీద 100 మంది భక్తులు శ్రీ గడ్డమీద ఈశ్వర్,కాల్వగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీ హనుమాన్ దేవస్థానం, సంగారెడ్డి నుండి మహా కుంభమేళలో పాల్గొనడానికి భక్తులు వెళ్లడం జరిగింది .



### చిరు వ్యాపారాలతో
## అభివృద్ధి చెందాలి

• డాక్టర్ కూన వేణు

సంగారెడ్డి,ఫిబ్రవరి 3 ( సిరి న్యూస్ ):సంగారెడ్డి పట్టణంలో రొట్టెల బండిని డా.కూన వేణు ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ చిరువ్యాపారాలు చేసి అభివృద్ధి చెందాలన్నారు.

### ఇరు వర్గాల ఘర్షణ ఎనిమిది
## మందికి గాయాలు



నారాయణఖేడ్, జనవరి 3 (సిరి న్యూస్): నారాయణఖేడ్ మండలం బాణాపూర్ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ ఓ వర్గానికి చెందిన డ్రైవర్ ట్రాక్టర్‌ను ఇంకో వర్గానికి చెందిన కాలనీలో విద్యుత్ స్తంభానికి ట్రాక్టర్ తగిలించడంతో అది కాస్త విరిగిపోయింది. దీంతో గ్రామంలో గొడవకు దారి తీసి ఇరువర్గాలు దాడులు చేసుకున్నారు. ఈ దాడి లో 8 మందికి గాయాలు, ముగ్గురి తలకు తీవ్ర గాయాలు గాయాలైన వారిని చికిత్స నిమిత్తం నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘట స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలకు సర్ది చెప్పి గొడవను శాంతింప చేశారు.

